

**కుటుంబంలో ఒక్కవ్యక్తి అనారోగ్యకారణంగా ఆ కుటుంబం యావత్తు ఆర్థికంగా తల్లడిల్లి పోతున్న పరిస్థితుల్లో....కుటుంబ సభ్యుల బాధ్యత ఏమిటి? ఎలాగూ నయం కాని రోగమేనని తెలిసినా చూస్తూ చూస్తూ వైద్యం ఎలా మాన్పించగలరు? అలా అని ఎంతకాలం ఒక్కవ్యక్తికోసం మిగిలిన అందరూ కష్టాలను భరించగలరు?**

## కొమ్మూరి వేణుగోపాలరావు

**"బాబా"** అని పిలిచాడు కుర్చీలో కూర్చుని చదువుకుంటున్న పన్నెండేళ్ళబాబు నిమ్మదిగా.

మంచం మీద పడుకుని గాఢ నిద్రలో వున్నాడు బాలయ్య. బాబు మృదువుగా పిలిచిన పిలుపు అతనికి వినిపించలేదు. బాబు తన అనుమానం నిజమే అని చదువుతూన్న పేజీలోని అక్షరాలవంక శ్రమపడి చూశాడు. నిజమే, నిజమే.

"బాబా!" అని మరి కొంచెం గట్టిగా పిలిచాడు.

మధ్యాహ్నం మూడయింది. పెద్ద కొడుకు రఘు మ్యాట్నీ సినిమాకెళ్ళాడు. లక్ష్మి స్నేహితురాలింటికెళ్ళింది. భార్య రాధమ్మ వాళ్ళ మేనత్తకి జబ్బుగా వుంటే పరామర్శకు వెళ్ళింది.

ఇంట్లో తండ్రీ కొడుకూ యిద్దరే వున్నారు.

ఈసారి బాలయ్యకు వినిపించింది. తాను నిద్రలో వున్నప్పుడు కొడుకు లేపడే. మెలకువ తెచ్చుకుని, కొడుకవంక ప్రేమగా చూస్తూ "ఏమిట్రా?" అన్నాడు.

"బాబా చూడు. నాకేం అర్థం కావటం లేదు."

"ఏమిట్రా అర్థం కానిది?"

"నాకు కళ్ళు కనిపించటం లేదు బాబా"

బాలయ్య తృళ్ళిపడి లేచి కూర్చున్నాడు. "ఏమిట్రా! ఏమిట్రా అంటున్నావు?"

"అవును బాబా! ఉన్నట్లుండి అక్షరాలు మసక మసగ్గా కనిపించాయి. తర్వాత అసలు కనబడ లేదు. ఇప్పుడేం కనిపించటంలేదు. అంతా చీకటిగా వుంది బాబా."

బాలయ్య కళ్ళముందు చీకటి వలయాలు గిర్రున తిరిగినట్లయినాయి. గబ గబ మంచం మీద నుంచి దిగి కొడుకు దగ్గర కెళ్ళాడు.

"ఏమిటి బాబూ! ఏమయింది? నిజంగా ఏమీ కనబడటం లేదా?

బాబువి విశాలనేత్రాలు. కళ్ళ చుట్టూ నల్లగా అందంగా వుంటుంది.

ఆ కళ్ళు యిప్పుడూ అందంగానే వున్నాయి. కాని వాటిలో యిప్పుడేదో లోపించినట్లుంది. అది కాంతా? కళా? సహజత్వమా?

"నిజం బాబా! నాకేం కనబడటం లేదు. ఈ పుస్తకం, గది, నువ్వూ అసలేమీ కనబడటం లేదు. కళ్ళు మూసుకుంటే ఎలా వుంటుందో అలా వుంది" బాబు ఏడుపు గొంతుతో అన్నాడు.

బాలయ్య గుండె ద్రవించిపోయినట్లయింది. కొడుకు ప్రక్కన కూర్చుని భుజం చుట్టూ చెయ్యేసి దగ్గరకు లాక్కున్నాడు.

"భయపడకు బాబా! నీరసంవల్ల అలా వుందేమో! ఒక్కోసారి ఎవరికైనా అలా వుంటుంది!" అన్నాడు. అయినా గుండె దడదడమంటూనే వున్నది.

"నాకేం భయం లేదు బాబూ! కాని కనిపించకపోతే చికాగ్గా వుంది. వెంటనే అన్నీ చూసెయ్యాలని వుంది."

"తగ్గిపోతుంది బాబూ. అమ్మ రాగానే డాక్టరు దగ్గరకు వెళదాం."


బాలయ్య కొడుకుని మరింత దగ్గరగా లాక్కుని కూర్చున్నాడు!

బాబు కళ్ళు మూసుకుని మెదలకుండా పడుకున్నాడు. అతని కాశ్చర్యంగా వుంది. అతనికి భయంగా లేదు! అతనికి నవ్వొస్తోంది. కళ్ళు మూసుకున్నా, తెరిచినా ఒకేలా వున్నందుకు.

బాబు ఏడేళ్ళ వయసొచ్చేవరకూ మామూలుగానే వున్నాడు. ఆరోగ్యంగా కనిపించేవాడుకూడా. ఉన్నట్లుండి శరీరంలో మార్పు రాసాగింది. ముఖానికి నీరు పట్టినట్లు నిగారింపుగా కనబడసాగింది. బాలయ్య భయపడి డాక్టర్ల దగ్గరకు తీసుకెళ్ళాడు. డాక్టర్లు ఉబ్బు కామెర్లన్నారు మందులిస్తున్నారు. బాలయ్యకు పిల్లలంటే పంచ ప్రాణాలు. కొత్త వస్తే కంగారు పడిపోతాడు. చేసేది గుమస్తా ఉద్యోగమయినా ముందు వెనకా ఆలోచించకుండా డబ్బు ఖర్చు చేశాడు.

బాబుకి తగ్గింది. బడికిపోయి వస్తున్నాడు. అతనికి ఎప్పుడూ ఫస్టు మార్కులే రావటం అలవాటు.

ఏడాదన్నా గడవకముందే జబ్బు మళ్ళీ తిరగబెట్టింది. బాలయ్య మళ్ళీ డాక్టర్ల చుట్టూ తిరిగాడు. వాళ్ళు పరీక్షలన్నీ చేసి డిసీజ్ క్రానిక్ అయిందన్నారు.




అప్పట్నుంచీ బాబుది మందుల శ ...ం అయింది. బాలయ్యకు డాక్టర్ల ...వా సంపత్తిలోనూ, చేతి మహత్యంలో ...గా నమ్మకం వుంది. విసుగూ విరా ...ం లేకుండా కనబడిన డాక్టర్లందరి దగ్గ ...రా తీసుకెళ్ళాడు. వాళ్ళు చేయించమన్న ... క్ష లన్నీ చేయించాడు.

కొన్నాళ్ళు తగ్గినట్లుగా తగ్గేది. ... ళ్ళ తిరగబెట్టేవి. డబ్బు వందలకు వం... ల ఖర్చు అయేది. జబ్బు మాత్రం క్రా... అయింది.

మొదట్లో రాధమ్మకూడా భర్తల ...ే కొడుకి కోసం ఆరాట పడింది. గాని ర... రానూ ఆమెలో ఏదో సత్యం అర్థం ... కున్న తత్వం పెరిగి మొండితనం తె... కని "బాబుకి తగ్గకండీ యిహ. ... శక్తికి మించిన ఖర్చు 'చెయ్యొద్దు. ... జరుగుతుందో జరగనియ్యండి, చూ... వూరుకుందాం," అన్నది.

"రాధా! బాబు మనకొడుకు" అన్నా... బాలయ్య.

"కాని మనకింకా యిద్దరు పి... లున్నారు!" అంది రాధ.

"బాబు బతుకుని గాలికి వదిలెయ్య కూడదు."

"అందుకని మిగతా పిల్లల భవిష్యత్తు చూస్తూ చూస్తూ నాశనం చెయ్యకూడదు."

"రాధా నా బాధ నీకు తెలీదు."

"తెలుసండీ. జీవితంలో కొన్నింటిని మనం తెగించి వదిలెయ్యాలి. అశాశ్వత మైనదాన్ని ఒప్పుకోటానికి మీరు నిరా... రిస్తూ ఆత్మవంచన చేసుకుంటున్నారు. నిజాన్ని భరించదలుచుకున్నాను నేను."

బాలయ్య వాదించలేదుగాని తన ప్రయత్నాలు మానలేదు.

బాబు జీవితం జబ్బు అనే మబ్బుక్రింద అలా నగిపోతూ మెల్లమెల్లగాముందుకు ప్రాకుతోంది.

* * *

రాధమ్మ యింటికి రాగానే బాలయ్య బాబుని రిక్షాలో ఎక్కించుకుని మొదలు తమ ఫ్యామిలీ డాక్టరు దగ్గిరకి తీసుకెళ్ళాడు. ఆయన తనకు చేతనైన అన్ని పరీక్షలు చేసి, జనరల్ హాస్పిటల్‌కి తీసుకెళ్ళమని సలహా యిచ్చాడు. జనరల్ హాస్పిటల్ కెళ్ళాక, అక్కడ ముందు కేసు అడ్మిట్ చేసుకున్నారు. సాయంత్రంవేళ కాబట్టి డ్యూటీ డాక్టర్ మినహా ముఖ్యు లెవరూ లేరు. ఎమర్జన్సీగా చెయ్యవలసిం దేమీ లేదనీ, మరునాడు అవసరాన్నిబట్టి కేసు ప్రొసీడ్ అవటం జరుగుతుందని చెప్పారు.

బాబుని ఎడ్మిట్‌చేసి, ఆ విషయంచెప్ప టానికి కొడుకుని ఒక్కడ్నే విడిచి బాలయ్య యింటికి బయల్దేరాల్సివచ్చింది.

"నాకేం భయంలేదు నాన్నా. నాకు ఎక్కడున్నా ఒకటేలావుంది, నువ్వెళ్ళి రా" అన్నాడు బాబు.

బాబుని నర్సులకి వప్పజెప్పి బాలయ్య దిగులుగా యింటికెళ్ళాడు.

ఇంట్లో రఘునీ, లక్ష్మినీ వుండమని చెప్పి బాలయ్య, రాధమ్మ హాస్పటలుకి వచ్చారు.

రాధమ్మకి బాబుని చూస్తే ఏడుపు, భర్తనిచూస్తే జాలి, అటు కడుపు తీపి, ఇటు కర్తవ్యం. ఆమె మొదట్నుంచీ క్రమశిక్షణలో పెరిగింది. కష్టాలని ధైర్యంగా ఎదుర్కోవటం ఆమె సంస్కారం. మమకారాలని మనసులో దాచుకుని బయటకు కఠినంగా మాట్లాడట అలవాటు చేసుకుంది.

రాత్రంతా బాలయ్య బాబుని పలవరిస్తూ గడుపుతుంటే భర్తని మందలించింది.

"అమ్మ నీకంటే ఎంతో తెలివైంది బాబా" అని బాబంటే అవతలకుపోయి ఎవరూ చూడకుండా ఏడ్చేసింది,

మరునాడు డాక్టర్లందరూ వచ్చి బాబుని ఎగ్జామిన్‌చేశారు. న్యూరాలజిస్ట్, ఐ స్పెషలిస్టు అంతా వచ్చారు.

మొదట్లో ఎవరికీ ఏమీ అర్థంకాలేదు. చేసే పరీక్షలన్నీ చేశారు.

వాళ్ళలో వాళ్లు గంటలతరబడి చర్చించుకొని చివరకు నెఫ్రైటిస్‌లో యిలా హటాత్తుగా చూపు పోవటం ఓ కాంప్లికేషన్ అన్న నిర్ధారణకు వచ్చారు.

అదే సమయానికి పోస్ట్‌గ్రాడ్యుయేట్ ఎగ్జామినేషన్‌లు జరుగుతున్నాయి, ఆప్థల్‌మాలజీ స్టూడెంట్లకు బాబు కేసును పెట్టారు.

పాపం ఆ కేసు ఎవరికీ అర్థం కాలేదు. అంతా పప్పులో కాలేస్తున్నారు.

ఓ గడుసు విద్యార్థి మాత్రం బాబు తెలివైనవాడుగా గుర్తించి అటూ ఇటూ చూసి అతన్ని ఎగ్జామిన్ చేసిన స్పెషలిస్టులు ఏమనుకున్నారని వాకబుచేశాడు.

"రెట్రోలెంటల్‌లో ఓ కాంప్లికేషన్ అని చెప్పారండీ" అని చెప్పాడు.

'దాంతో ఆ విద్యార్థికి క్లూ దొరికింది. ఎగ్జామినర్స్ ముందు విజృంభించాడు. ఫస్ట్ మార్కు కొట్టేశాడు.

కాని బాబు సమస్యకు మాత్రం పరిష్కారం దొరకలేదు.

చూపు తెప్పించటానికి అన్నివిధాలా ప్రయత్నంచేసి లాభంలేక రాయవెల్లూరు తీసుకెళ్ళమని సలహా యిచ్చారు.

బాలయ్య యింటికి వచ్చి బ్యాంకులో వున్న డబ్బంతా బయటికితీసే ప్రయత్నం చేస్తున్నాడు,

రాధమ్మ అడ్డుపడింది. "ఏం చేస్తున్నారు" అంటూ.

"బాబుకోసం డబ్బుతీస్తున్నాను" అని చెప్పాడు బాలయ్య.

"ఆ డబ్బు లక్ష్మి పెళ్ళికోసం దాచి పెట్టింది. వచ్చేనెల్లోనే ముహూర్తం. మరిచి పోయారా?" అన్నది రాధమ్మ.


"కాని బాబుని కాపాడటం అంతకంటె ముఖ్యమని గుర్తు చేసుకుంటున్నాను" అన్నాడు బాలయ్య.

"నా కళ్ళల్లోకి చూసి నిజం చెప్పండి. బాబుని కాపాడుకోగలమని నమ్మకం వుందా?"

బాలయ్య భార్య కళ్ళలోకి ధైర్యంగా చూశాడు. 'నమ్మకాపనమ్మకాలతో నా ప్రసక్తిలేదు. చివరిదాకా నా ప్రయత్నం చెయ్యటమే నాకు తెలుసు.'

"ఆ ప్రయత్నం వ్యర్థమని తెలిసి కూడానా?"

"అలాంటివి ఆలోచించటం నాకు తెలీదు."




ఆమె అతన్నాపలేకపోయింది. వారించలేకపోయింది. ఆమె ధైర్యంగలది కాని ఒకరికి భార్య. చివరకు యింట్లో రఘునీ, లక్ష్మినీ విడిచి భర్తతో ప్రయాణం కట్టింది.

* * *

రాయవెల్లూరులో రోజులు గడిచిపోతున్నాయి. రక్తం తియ్యటానికీ, మందు లెక్కించటానికి బాబు వంటిమీద రోజు యెన్నో సూదులు.

డబ్బు మంచినీళ్ళలా ఖర్చవుతోంది.

"బాబా!" అని పిలిచాడు బాబు ఓ రోజు రాత్రివేళ.

"బాబూ!" అని బాలయ్య మంచందగ్గరకు వచ్చాడు.

"నాకు కళ్ళు వస్తాయంటావా?"

'వస్తాయి. వస్తాయి బాబూ."

"రాకపోతే భయంలేదుగానీ, నిన్నూ, అమ్మనీ ఈ ప్రపంచాన్నీ చూడాలని ఆశగావుంది బాబా. చూడకపోతే నాకు చికాగ్గావుంది బాబా."

బాలయ్య ఏడుపునాపుకుంటున్నాడు.

"బాబా! అమ్మ నిద్రపోతోందా?"

"పోతోంది బాబూ!"

"నీకేం తెలియదు బాబా అమ్మగురించి. నాకు కళ్ళులేకపోయినా అన్నీ కనిపిస్తున్నాయి. అమ్మ నీకంటె ముందుఎప్పుడూ నిద్రపోదు. అసలమ్మ నిద్రపోవడంలేదు బాబా!"

బాలయ్య రాధమ్మకేసిచూశాడు. ఆమె నేలమీద కళ్ళుమూసుకుని పడుకునివుంది. ఆమె నిద్ర నటిస్తోందని బాలయ్యకు తెలుసు. తనవంక అతను చూస్తున్నాడని ఆమెకు తెలుసు. కన్నీళ్ళాపుకోవటం ఆమెకు చేతకావటంలేదు.

* * *

రఘు ఉత్తరం రాశాడు లక్ష్మి పెళ్ళి సంబంధంవారు ఒత్తిడి చేస్తున్నారని, ఆగటంలేదని.

రాధమ్మ సంజాయిషీలు యిస్తూ జవాబు రాసింది.


కొన్నాళ్ళకు రఘు మళ్ళీ ఉత్తరం రాశాడు– ఆ సంబంధం చెడిపోయిందనీ, వారు మరొకటి ఖాయంచేసుకున్నారని.

బాలయ్య ఏమీ వ్యాఖ్యానం చేయలేదు. రాధమ్మ భర్త ముఖంలోకి చూడలేదు.

డాక్టర్లు శ్రమపెడుతున్నారు. నానాప్రయత్నాలు చేస్తున్నారు.

కానీ బాబు కంటి చూపుతోపాటు వంటి పసకూడా తగ్గిపోతోంది.

వాళ్ళదిగిందంతా దారపోస్తున్నాడు బాలయ్య.



## వీరహనుమాన్ ట్వంటీయత్ సెంచరీ స్టైయిల్

ఓసారి రఘు ఉత్తరం రాశాడు. "లక్ష్మి యింట్లో పని మహాలక్ష్మిలా చేస్తోంది. కాకపోతే చిరిగిపోయిన చీరెలు కట్టుకుని, మొహాన చిరునవ్వులేకుండా. అవెందుకురే బాబా! బ్రతికినన్నాళ్ళూ అంత బరువు మోయవద్దు? అన్నట్లు నేను కాలేజీకి ఫీజు కట్టలేకపోయాను. అందుకని కాలేజీలోంచి తీసేశారు. ఇంటి అద్దె కోసం ఇంటాయనా, బాకీలకోసం అప్పుల వాళ్ళూ దుంపతెంపేస్తోంటే భరించలేక నేను ఉద్యోగంలో చేరాను. అదే, ఎకౌంట్లు రాసే ఉద్యోగం. ఓ యినప కొట్లో. ప్రస్తుతం మాకేం భయం లేదు. రెండు పూట్లా తినగలుగుతున్నాం. అక్కడి మీ పని పూర్తి చేసుకుని తిరిగ్గ రండి. తొందరేం లేదు."

రాధమ్మకూడా ఆ ఉత్తరం చదివింది. కాని పరిస్థితి ఆమె చెయ్యి దాటిపోయిం దని తెలుసామెకు. ఆ సమయంలో భర్తని నిందించగల రాక్షసత్వం, నిందించకుండా వుండగల మానవత్వం వీటి మధ్యలో పడి న పోయింది.

"రాధా! నన్ను సహించుకుంటున్నావా?" అన్నాడు బాలయ్య.

"అబ్బ! అలా మాట్లాడకండి. మీరు వ మనిషిలా మాట్లాడుతూంటే అన ప ంగా వుంది" అంది రాధమ్మ.

"రాధా! నా లాంటి చాదస్తుడ్ని కట్టు క ం నీ దురదృష్టం."

"ఈ దురదృష్టం ప్రతి దంపతుల మ ్య ఏదో ఒక సంఘటనలో వెల్లడవు త నే వుంటుంది."

"రాధా! నా ఆవేదన నీ కర్థంకాదు."

"అర్థం కాని ఆవేదనలో చాలా బలం వ డివుంటుంది. ఊరుకోండి మీకు పుణ్య వ ంటుంది."

"బాబుకి రోజు రోజుకీ ఎక్కువవు త ంది. జీవకళ అంతరిస్తోంది."

"బాబూ" అని పిలిచాడు.

"బాబూ!"

"బాగా చదువుకోవాలనీ, పెద్ద డాక్ట ర వాలని ఎంతో ఆశపడ్డాను బాబా! కాని న కోరిక తీరటం లేదు."

"బాబూ! అలా మాట్లాడకు. డాక్టర్లు ...్నారు. నీకు తగ్గు మోహం పడు ...ందిట."

"నాకు చూపయితే కనబడటం లేదుగానీ ...తా తెలుస్తూనే వుంది బాబా!"

"బాబూ!"

"మళ్ళీ మళ్ళీ చెబుతున్నానని విసు ...కు బాబు నీకు కాకపోతే ఎవరికి ...ప్పేది? నాకు చావంటే భయం లేదుగాని ...తకాలని వెర్రి ఆశ బాబా! బ్రతుకంటే ...ని చాలా యిష్టం. బ్రతకాలి. ఏవేవో ...య్యాలి!"

"చేస్తావు బాబూ! నువ్వు అన్నీ సాధి ...వు."

"నాకు యిప్పుడు కనబడుతోంది బాబా. ...మాటలు చెబుతుంటే అదిగో నీపెదాలు ...ణుకుతున్నాయి. నీ కళ్ళలో నీళ్ళెందుకు ...నా. ఛ ఏడవకు బాబా!"

బాలయ్య అక్కడ వుండలేక ...తలకు పరిగెత్తాడు.

"అమ్మా!" అన్నాడు బాబు.

రాధమ్మ ధైర్యం ఏమయిందో, ఎలాగో వణికిపోతోంది.

"బాబా నన్నర్థం చేసుకోలేదు. నేను నిన్నర్థం చేసుకున్నానమ్మా."

రాధ మాట్లాడలేక పోతోంది.

"అర్థం చేసుకున్నాను గాని ఏమీ చెయ్యలేక పోయానమ్మా. అన్యాయమే చేశాను."

"బాబూ!" అంటూ ఆమె దగ్గరకు వచ్చి అతని చుట్టూ చేతులువేసి బావురు మంది.

"అమ్మా! అక్కయ్య పెళ్ళి జరుగు తుందా?"

అతని శరీరం మీద రాధమ్మ శరీరం తల్లడిల్లిపోతోంది.

"అక్కయ్య పెళ్ళికి నేనెక్కడ వుంటానో?"

"బాబూ! బాబూ!! బాబూ!!!"

"అన్నయ్య చాలా మంచివాడమ్మా. మీరు మళ్ళీ డబ్బు కూడబెట్టి అన్నయ్యకి చదువు చెప్పించి, పెద్ద డాక్టర్ని చెయ్యా లమ్మా."

రాధమ్మకి తెలివి తప్పుతున్నట్లవుతోంది.

"అక్కయ్యనీ, అన్నయ్యనీ నన్ను క్షమించమని చెప్పమ్మా."

రాధమ్మకి మాటలు వినిపించటంలేదు.

"కాని నువ్వు మాత్రం నన్ను క్షమించ వద్దమ్మా. ఎందుకంటే .... ఎందుకంటే.... నా వల్ల నీకు మిగిలింది .... అన్నీ బాధకే."

రాధమ్మకి తెలివి తప్పింది.

* * *

తర్వాత రాధమ్మకి తెలివి వచ్చింది. కాని అప్పటికి 'అక్కయ్య పెళ్ళికి నే నెక్కడ వుంటానో' అని అలమటించిన బాబు, ఆ పెళ్ళి జరుగుతుందో లేదో, అన్నయ్య చదువుకుంటాడో, అలాగే మిగిలిపోతాడో, బాలయ్య వెనక్కి తిరిగి వెళ్లి ఆ ఉద్యోగం నిలబెట్టుకుంటాడో లేదో తెలియదుగాని - తను మాత్రం లేదు.

*